



# ఆదిలాబాద్-మంచిర్యాల





# సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

గురువారం, 04 జనవరి 2024 10 పేజీలు


## రోజుకు రూ.కోటి కొల్లగొడుతున్న సైబర్ నేరగాళ్లు

- ఫేస్ బుక్ మెసెంజర్ ద్వారా ఫ్రెండ్ రిక్వెస్టులు
- హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్ల పరిధిలో పెరుగుతున్న నేరాలు




2లో


## బాసర సరస్వతి దేవిని దర్శించుకున్న కలెక్టర్

**ముధోల్, జనవరి3 (సూర్య మేజర్ న్యూస్)**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి అమ్మవారిని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంగళ వాయిద్యాలు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారి సన్నిధిలో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, కుంకుమార్చన జరిపించి ఆశీర్వదించారు. ఆలయ చరిత్ర, విశిష్టతను కలెక్టర్ కు వివరించారు. ఇందులో ఆర్డీవో కోమల్ రెడ్డి, అధికారులు తదితరులున్నారు.



## అభయహస్తం కార్యక్రమాన్ని పరిశీలించిన నిర్మల్ జిల్లా కలెక్టర్

**భైంసా,జనవరి 03,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలంలోని ఖత్ గామ్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న అభయహస్తం దరఖాస్తుల స్వీకరణను నిర్మల్ జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుల సమర్పణలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజు,అధికారులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



## దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ..జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

- గత నాలుగు రోజుల్లో లక్షకు పైగా దరఖాస్తుల స్వీకరణ
- ప్రజా పాలన కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్

**ఆదిలాబాద్ జనవరి 03 సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో గత నాలుగు రోజుల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో లక్షకు పైగా దరఖాస్తులు రావడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం పట్టణంలోని బ్రాహ్మణవాడ, తాంసీ మండలం పొన్నారి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గత నాలుగు రోజుల్లో లక్షకు పైగా దరఖాస్తుల రావడం జరిగిందని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. గ్రామ, వార్డు సభలలో షెడ్యూల్ ప్రకారం దరఖాస్తుల స్వీకరణ చేపట్టడం జరుగుందని, ఆ రోజు దరఖాస్తు సమర్పించని వారు మరుసటి రోజు, ఆ తరువాత రోజైన సంబంధిత అధికారులకు అందించవచ్చని తెలిపారు. రేషన్ కార్డు లేని వారు అట్టి కాలంలో లేదు అని, ఆధార్ కార్డు వివరాలు పూరించి సమర్పించవచ్చని తెలిపారు. అవసరైన కౌంటర్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమీషనర్ శైలజ, సిపిఒ వెంకట రమణ, ఎంపిడిఓ భూమయ్య, అధికారులు, ప్రజాప్రతినిధులు, దరఖాస్తుదారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# రోజుకు రూ.కోటి కొల్లగొడుతున్న సైబర్ నేరగాళ్లు

- ఫేస్ బుక్ మెసెంజర్ ద్వారా ఫ్రెండ్ రిక్వెస్టులు
- హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్ల పరిధిలో పెరుగుతున్న నేరాలు

**హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో సైబర్ నేరాల వివరాలు.**

- 2022 లో నమోదైన కేసులు :2.457
- పోగొట్టుకున్న డబ్బు.82.02.31.702
- 2023 లో నమోదైన కేసులు :2,735
- పోగొట్టుకున్న డబ్బు 133.59.64.544
- సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో
- 2022 లో నమోదైన కేసులు,4 860
- పోగొట్టుకున్న డబ్బు 66.6620236, 2023లో నమోదైన కేసులు,5,342
- పోగొట్టుకున్న డబ్బు, 232.34,84,557



**ఆదిలాబాద్, జనవరి 03 సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ క్రైం బ్యూరో:రూ. కోటి.. హైదరాబాద్, సైబరా బాద్ కమిషనరేట్ల పరిధిలో డిసెంబర్ నెలాఖరులో సైబర్ క్రిమినల్స్ కొల్లగొట్టిన డబ్బు ఇది. వివిధ రూపాల్లో సైబర్ నేరస్తులు వల, విసురుతుండడంతో చాలా మంది. అందులో చిక్కుక్కుంటున్నారు. లక్షలు, కోట్లాది రూపాయలు నష్టపోతున్నారు. దీంతో ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయి. ఈ మెయిల్, వాట్సాప్, టెలిగ్రాం తదితర అప్లికేషన్ల, ద్వారా లింక్స్, ఫోన్లకు మెస్సేజీలు పంపుతూ... ప్రజలతోపాటు వివిధ సంస్థలను సైతం సైబర్ నేరస్తులు టార్గెట్ చేసుకుంటున్నారు. మెల్లగా వారిని తమ ఉచ్చులోకి లాగి డబ్బు కొల్లగొడుతున్నారు.

**ఉచ్చులోకి చిక్కుతున్న కంపెనీలు..**

కొంతకాలం క్రితం ఓ ఫార్మా కంపెనీ ప్రతినిధులను ఆన్ లైన్ ద్వారా కొందరు సంప్రదించారు. తమను తాము ఆర్మీ అధికారులుగా చెప్పుకున్నారు. పెద్దసంఖ్యలో స్కానింగ్ మిషన్లు అవసరమున్నాయని పేర్కొన్నారు. లక్షల్లో ఆర్డర్ వస్తుందని నమ్మిన ఫార్మా కంపెనీ ప్రతినిధులు తాము సిద్ధం అని తెలియచేయగానే. ఆర్మీ రూల్స్ ప్రకారం ముందుగా కొంత డబ్బు చెల్లించాల్సి ఉంటుందని చెప్పడంతో రూ.25 లక్షలు డిపాజిట్ చేశారు. అయితే ఆ తర్వాత కంపెనీ ప్రతినిధులు వారిని ఎన్నిసార్లు కాంటాక్ట్ చేయటానికి ప్రయత్నించినా అందుబాటులోకి రాలేదు. దీంతో వారు పోలీసులను ఆశ్రయించారు..

**బ్లాక్ మెయిల్ సైతం..**

బ్లాక్ మెయిల్ చేస్తూ సైతం సైబర్ నేరస్తులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఫేస్ బుక్ మెసెంజర్ ద్వారా ఫ్రెండ్ షిప్ రిక్వెస్టులు పెట్టి టచ్ లోకి వస్తున్న వీళ్లు... ఆ తరువాత ఫోన్ నెంబర్లు తీసుకుని వాట్సాప్, టెలిగ్రాం యాప్ల ద్వారా ఆడియో... వీడియో చాటింగులు మొదలు పెడుతున్నారు. అవతలి వ్యక్తి పూర్తిగా తమ ఉచ్చులో చిక్కుకున్నాడన్న నమ్మకం కలిగిన తరువాత.. న్యూడ్ వీడియో చాటింగ్ చేస్తున్నారు. అవతలి వారిని కూడా అలాగే చేయమంటున్నారు. రెచ్చిపోయి న్యూడ్ చాటింగ్. చేస్తే దానిని వీడియో రికార్డింగ్ చేస్తున్నారు. ఆ తరువాత వీడియో క్లిప్పులను పంపించి డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఇవ్వకపోతే వీడియో క్లిప్పులను సోషల్ మీడియాలో అప్ లోడ్ చేస్తామని బెదిరిస్తున్నారు. ఈ విధంగా ఓ ప్రభుత్వ ఉద్యోగిని బ్లాక్ మెయిల్ చేసిన ఓ ఖిలాడీ లేడీ రూ. 5 లక్షలు కొట్టేసింది. ఇలాంటి ఎన్నో కేసులు మెల్లమెల్లగా వెలుగుచూస్తున్నాయి..

**డబ్బుల ఆశ చూపి..**

క్లిక్, లైక్, షేర్ పేరుతో డబ్బుల ఆశ చూపి కొందరు సైబర్ నేరస్తులు డబ్బులు మాయం చేస్తున్నారు. ఇంట్లో కూర్చొని డబ్బులు సంపాదించండి అని చెబుతూ.. అకౌంట్లు ఖాళీ చేస్తున్నారు.బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 12లో ఉంటున్న ఓ లేడీ డాక్టర్ కు కొంతకాలం క్రితం ఓ యువతి టెలిగ్రాం యాప్ నుంచి ఫోన్ చేసింది. తాము పంపించే యూ ట్యూబ్ వీడియో లింకులను క్లిక్ చేసి లైక్ కొట్టి షేర్ చేస్తే కమీషన్ కింద రూ. 500 నుంచి రూ. 1000 పంపిస్తామని చెప్పింది. డబ్బు మీద ఆశతో డాక్టర్ సరేననగా, కొన్ని రోజులపాటు వీడియో లింకులు పంపించి, చిన్న మొత్తాల్లో డబ్బు కూడా జమ చేసింది. ఆ తర్వాత తమ స్కీంలలో పెట్టుబడులు పెడితే రూ. లక్షలు సంపాదించవచ్చని నమ్మబలికి ఆ డాక్టర్ వద్ద నుంచి రూ. 64 లక్షలు స్వాహా చేసింది. దీంతో బాధితురాలు సైబర్ క్రైం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. అలాగే ఓ రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి నుంచి రూ.20 లక్షలు కొల్లగొట్టారు. బ్యాంక్ అకౌంట్,క్రెడిట్ కార్డుల వివరాలు అప్ డేట్ చేయాలని, బహుమతులు గెల్చుకున్నారని ఇలా రకరకాలుగా వల విసురుతున్న సైబర్ కేటుగాళ్లు రూ. లక్షలు, కోట్లు కొల్లగొడుతున్నారు.

# సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

## మాలి మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పేట్కులే

**అదిలాబాద్ జనవరి 03 సూర్య మేజర్ న్యూస్**

స్త్రీ విద్యకు నాంది పలికిన భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని, అఖిల భారతీయ మాలి మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పేట్కులే అన్నారు. బుధవారం సావిత్రిబాయి పూలే 193వ జయంతిని పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయ ఆవరణలో ఉన్న పూలే దంపతుల విగ్రహాలకు సంఘం నాయకులతో కలిసి కొవ్వొత్తులు వెలిగించి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1848 లో మహారాష్ట్రలోని పూణే నగరంలో పూలే దంపతులు స్త్రీల కోసం తొలి మహిళ పాఠశాలను ప్రారంభించి స్త్రీ విద్యకు నాంది పలికారని 1848 నుండి 1897 వరకు సావిత్రిబాయి పూలే స్త్రీల కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆజన్మాంతం కృషిచేసి చివరికి 2000 మంది ప్లేగు వ్యాధిగ్రస్తులకు తమ దత్త పుత్రుడు డాక్టర్ యశ్వంత్ తో కలిసి సేవ చేస్తూ అదే వ్యాధి సోకి మరణించిన గొప్ప ధీరవనిత సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఫులే దంపతుల సామాజిక సేవ కార్యాలను గుర్తించి వారికి భారతరత్న ప్రకటించాలని అన్నారు. అలాగే వారి జీవిత చరిత్రలను అన్ని పాఠ్యపుస్తకాల్లో ప్రచురించాలని కోరారు. అలాగే సావిత్రిబాయి పూలే జయంతి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబన్న శేండే, రాష్ట్ర కోశాధికారి సతీష్ గురుఖులే, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు అడ్వకేట్ ఉమేష్ రావు ఢోలే,జిల్లా అధ్యక్షులు వాడగురే విజయ్,మాలి జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ అంబేకర్,పట్టణ అధ్యక్షులు శ్రీను ఆచారి, మారుతి పెట్కులే తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ జగదాంబ దేవి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న బలరాం జాదవ్

**భోథ్, జనవరి 03, సూర్య మేజర్ న్యూస్**

మండలం పార్టీ (బి) దేవులనాయక్ తాండ గ్రామంలో బుధవారం



నిర్వహించిన శ్రీ జగదాంబ దేవి ఆలయ వార్షికోత్సవంలో తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘ రాష్ట్ర,ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్, హాజరయ్యారు.గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఉత్సవాలకు హాజరై అమ్మవారి ఆశీర్వాదం పొందారు.ఈ ఉత్సవాలకు దాదాపు పదిహేను చుట్టుపక్క గ్రామాల భక్తులు పాల్గొన్నారు. బలరాం మాట్లాడుతూ దేవీ ఉత్సవాలు జరపడం వలన గ్రామానికి,గ్రామ ప్రజలకు మంచి జరుగుతుందని అన్నారు.గ్రామ ప్రజలు ప్రతి సంవత్సరం దేవీ ఉత్సవాలు జరపడం ఆనందంగా ఉందని అన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజా పాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**నేరడిగొండ ,జనవరి 03, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల పాలన ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రజల నుండి దరఖాస్తులు, స్వీకరణ చేస్తుంది, అట్టి ప్రజా పాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని వడూర్ గ్రామ సర్పంచ్ గాదె సమత కోరారు. బుధవారం వడూరు గ్రామంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన కార్యక్రమాన్ని దరఖాస్తు తీసుకుని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా దరఖాస్తులు స్వీకరణ చేపట్టాలని అన్నారు. లబ్ధిదారుల సౌకర్యం కోసం కార్యక్రమం వద్ద ఏర్పాట్లు, చేసినట్లు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ షేక్ ఫయాజ్,ఇన్చార్జ్ ఎంపీడీవో లక్ష్మణ్, నాయకులు గాదె శంకర్, పంచాయతీ కార్యదర్శి నర్సారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేటి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయండి

## -బిజెపి బైంసా మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు బి.రాజేశ్వర్ రావు పటేల్.

**ముధోల్,జనవరి 03,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండల కేంద్రంలో గురువారం ఉదయం 7 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ముధోల్ నియోజక వర్గంలోని బిజెపి కార్యకర్తలు,రైతులు సకాలంలో విచ్చేసి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి భైంసా మండల బిజెపి కిషన్ మోర్చా అధ్యక్షులు బి.రాజేశ్వర్ రావు పటేల్ విజ్ఞప్తి చేశారు.



సూర్య

గురువారం,04 జనవరి 2024

# పది నిమిషాలు ఆలస్యంగా వస్తే పనిష్మెంటే

## -ప్రధానోపాధ్యాయురాలు వ్యవహరిస్తున్న తీరుపై పెదవిరుస్తున్న స్థానికులు

**నేరడిగొండ ,జనవరి 03 ,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వ్యవహరిస్తున్న తీరుపై స్థానికులు పెదవిరుస్తున్నారు. పిల్లలు పది నిమిషాలు ఆలస్యమైతే గేటుకు తాళం వేసి బయటే నిలబెట్టి పనిష్మెంట్ ఇస్తున్నారు, పిల్లలు ఎంత బతిమిలాడినా, లోపల తీసుకునే ప్రసక్తే చేయలేదని, పిల్లలపై హుకుం చలాయిస్తున్నారు. బుధవారం ఉదయం 9 గంటల 40 నిమిషాలకు చుట్టుపక్కల గ్రామాల సావర్గం, కిష్టాపూర్,బోరిగాం, తదితర గ్రామాల నుండి వచ్చిన విద్యార్థులు, ప్రార్థనకు ఎందుకు హాజరు కాలేదని,గేటుకు తాళం వేయించారు.ఇటీవల పాఠశాలలో జరిగిన సంఘటనలో ఉపాధ్యాయుడు, జగదీశ్వర్ రెడ్డి,పై వేటు పడిన విషయం తెల్సిందే, అయితే ఉపాధ్యాయుడిని పై చర్యలు చేపట్టిన విషయంలో ప్రధానోపధ్యాయురాలు,మా పై పగ బట్టారని పలువురు విద్యార్థులు ఆరోపించారు. ఉన్నత అధికారులు,దృష్టి సారించి ప్రధానోపాధ్యాయురాలు వ్యవహారిస్తున్న తీరులో మార్పు తేవాలని.విద్యార్థులతోపాటు స్థానికులు కోరుతున్నారు.



# ప్రతి ఒక లబ్ధిదారుల నుంచి దరఖాస్తు ఫారం స్వీకరించాలి

## ఎమ్మెల్యే పాయల్ శంకర్




**ఆదిలాబాద్, జనవరి 03 సూర్య మేజర్ న్యూస్**

ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్క లబ్ధిదారు నుంచి దరఖాస్తు ఫారాలను స్వీకరించాలని, ఆదిలాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే శంకర్ అన్నారు బుధవారం ఆదిలాబాద్ మండలం తాంతోలి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన,కార్యక్రమంలో పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయ నాయకులు గెలిచిన తరువాత ప్రజా ప్రతినిధులు,ఎవ్వరైనా సరే ప్రజల మేలుకోసమే, పనిచేయాలి లేదంటే వారికి పుట్టగతులుండవు అని అన్నారు.ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పథకాలు ప్రవేశ పెడుతుంది.ఈ పథకాలను అర్హులైన ప్రజలందరికీ అందేలా చూస్తానని అన్నారు. ఎన్నికల్లో గెలుపుకోసం మాత్రమే రాజకీయాలు,గెలిచిన తరువాత ప్రజాప్రతినిధులు ప్రజల సంక్షేమం కోసం పని చేస్తారని అన్నారు.శంకరన్న మీ అందరివాడు మీకు ఏ సమస్య ఉన్న నన్ను నేరుగా సంప్రదించండి అని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు,జిల్లా నాయకులు ఉన్నారు.

# మహిళల చదువుల కోసం నిరంతరం కృషి చేసిన మహనీయురాలు..ఉప సర్పంచ్ రాథోడ్ రాధిక

**ఇంద్రవెల్లి,జనవరి 03 సూర్య మేజర్ న్యూస్**

అణగారిన వర్గాల మహిళల చదువుల కోసం నిరంతరం కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని ఉప సర్పంచ్ రాథోడ్ రాధిక అన్నారు. బుధవారం మండలంలోని హీర్యాపూర్ తండా గ్రామంలో సావిత్రిబాయి పూలే 193వ జయంతిని స్థానిక సర్పంచ్ రాథోడ్ సేవంత బాయితో కలిసి ఘనంగా జరుపుకున్నారు.ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలను సందర్శించి అక్కడ విధులు నిర్వహిస్తున్న మహిళ ఉపాధ్యాయురాలైన రాథోడ్ సరస్వతి ను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. స్త్రీ విద్యాభివృద్ధికి కృషి చేసిన సావిత్రిబాయి పూలే ను మహిళలు యువతులు ఆదర్శంగా తీసుకొని, వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జాదవ్ అరవింద్, గ్రామస్తులు దుద్ రాం, ఫోమాజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

## ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ గౌడ్



**ఇంద్రవెల్లి,జనవరి,03 సూర్య మేజర్ న్యూస్ :**

ఆదివాసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, యువత ఉన్నత చదువులు చదివి మంచి స్థాయికి ఎదగాలని ఉట్నూర్ డిఎస్పి నాగేందర్ గౌడ్ అన్నారు. బుధవారం మండలం లోని పొరాగూడ గ్రామంలో ఉట్నూర్ సీఐ రామకృష్ణ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. శుక్రవారం పొరాగూడ గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమానికి అదిలాబాద్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు.వారి వెంట ఇంద్రవెల్లి ఎస్సై డి సునీల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయురాల్లకు సత్కారం

**జనవరి 03, మంచిర్యాల టౌన్, సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో స్థానిక చారువాక చారిటబుల్ ట్రస్ట్ హాల్ నందు సావిత్రి జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకల సందర్భంగా సుమారు 20 మంది ప్రభుత్వ మహిళ



ఉపాధ్యాయురాళ్లకు , 20 మంది ప్రైవేట్ ఉపాధ్యాయురాలకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రమోహన్ గౌడ్ మాట్లాడుతూ సావిత్రి జ్యోతిరావు పూలే కులమత బేధాల కతీతంగా సమాజాన్ని ప్రేమించిన వ్యక్తి అని ఆధునిక విద్యా ద్వారా స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించారు. సావిత్రి బాయి ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా కీర్తి పొందారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు రాపోలు విష్ణువర్ధన్ రావు , నాయకులు గుణ, తిరుపతి, గాజుల ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ఏరియా హాస్పటల్ ని సందర్శించిన ఐ ఎన్ టి యు సి నాయకులు

**బెల్లంపల్లి జనవరి 3 సూర్య మేజర్ న్యూస్.**

బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి ఐ యన్ టి యూ సి ఇంచార్జి వినయ్ కుమార్ అధ్యక్షతన ఐ యన్ టి యు సి ఉపాధ్యక్షులు, కేంద్ర కమిటీ నాయకులు ఆసుపత్రి ఉద్యోగులను అధికారులను కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.స్టాఫ్ నర్సులు తక్కువగా ఉన్నారని, 30 లక్షల రూపాయలతో నిర్మించిన ఆక్సిజన్ ప్లాంట్ వద్ద పనిచేసే ఉద్యోగులను బదిలీ చేయడం వల్ల ప్లాంట్ పనిచేయని స్థితిలో ఉందని,క్యాంటిన్‌లో ఒక్కరే వంటామనిషి ఉండడం వల్ల 2 షిఫ్ట్‌లో కూడా ఆహార పదార్థాలను తయారు చేసి వెళ్లాలని చెప్తున్నారని,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను ఆయలుగా తీసుకున్నారని వారికి ఆ విధులు కేటాయించకుండా వేరే పనులలో నియమిస్తున్నారని తెలియ చేశారు. దీనికి స్పందించిన ఉపాధ్యక్షులు పేరం శ్రీనివాస్,కేంద్ర నాయకులు సిద్దం శెట్టి రాజమౌళి,సంగెం ప్రకాశ్ రావు మాట్లాడుతూ మీ సమస్యలను జిఎం.దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించుటకు కృషి చేస్తామని తెలిపారు. బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రికి తిరిగి పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు.ఈ కార్య క్రమంలో నాయకులు సదానందం భాస్కర చారి,సోగాల వామన్ కుమార్,మేకల స్వామి,రాజశేఖర్ సొకల శ్రీనివాస్, జాఫర్ శ్రీనివాస్, సిరికొండ శంకర్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# కౌలు రైతులకి అందని మద్దతు ధర అందని ద్రాక్షలాంటిది
## కౌలు రైతులను గుర్తించి రుణ అర్హత కార్డులు అందజేయాలి

**బోథ్ జనవరి 03 సూర్య మేజర్ న్యూస్,**




కౌలు రైతులకి అందని మద్దతు ధర అందని ద్రాక్షలా మారిందని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న, అన్నారు బుధవారం బోథ్ మండల కేంద్రంలోని కౌలు రైతులతో కలిసి ప్రధాన మార్కెట్ యార్డుని సందర్శించి,తమ పత్తిని అమ్ముకుంటున్నా కౌలు రైతులతో కలిసి మాట్లాడడారు.వారు పడుతున్న బాధలను వివరిస్తూ,రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించి వెంటనే రుణ అర్హత కార్డులు,అందజేయాలని డిమాండ్ చేశారు.మేము చేసిన సర్వే ప్రకారంగా ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం కౌలు రైతులు 27623 మంది ఉన్నట్లు తెలిపారు. ప్రతి కౌలు రైతులకి ప్రభుత్వం గర్తించి కౌలు రుణ అర్హత కార్డులను ఇచ్చినట్లయితే వారికి కొంత లాభం జరిగేదని అభిప్రాయ పడ్డారు.పత్తి సాగు విస్తీర్ణం 3.5 లక్షల ఎకరాలలో సాగుచేస్తున్న రైతులకు ఒక పక్కన, గత వర్షాకాలంలో విత్తనాలు పెట్టినప్పటినుండి మొదలుకొని జులై, ఆగస్టు నెలలో కురిసిన అతి భారీ వర్షాలకి తమ పండిస్తున్న పత్తి పంట అంతయు, తమపంట చేతికి వచ్చే సమయంలో కూడా వాతావరణము అనుకూలంచక పోవడంతో పత్తి రైతుల,దిగులు చెందుతున్నారని అన్నారు తమ పంటని మార్కెట్ యార్డ్ కి తీసుకోని వస్తే సీసీఐ అధికారులు తేమ పేరుతో కోర్రిలు పెడుతున్న సందర్భం కనిపిస్తుందని సూచించారు. సరిగ్గా గిట్టుబాటు ధర రాకపోవడంతో రైతులు దిగులు చెందుతున్నారని పేర్కొన్నారు.వివిధ జిన్నింగ్ లో కొనుగోలు చేసిన నాటి నుండి ఈ రోజు వరకు బోథ్ జిన్నింగ్ యార్డులో సీసీఐ కొనుగోలు చేసింది 1,26,435 క్వింటాళ్లు, అయితే,అమ్ముకున్న రైతుల సంఖ్య 7496 మంది మాత్రమే" ప్రయివేట్ వ్యాపారాస్తులు కొనుగోలు చేసింది 35,788 క్వింటాళ్లు,అని ఆన్నారు.ఇందులో కౌలు రైతులు కూడా ఉన్నారని. గత ఖరీఫ్ లో తమ పంటని క్రాఫ్ బుకింగ్ చేయలేని రైతులున్నారని,దీనిని బట్టి చూస్తే మొత్తానికి 1,62,223 క్వింటాళ్లు కొనుగోలు చేసినట్లు మార్కెట్ అధికారులు ఇచ్చిన రిఫోర్ట్. దీనిని బట్టి చూస్తే మారుమూల గ్రామీణ ప్రాంతం ల నుండి నిగిని,కంటేగామ్,అందూర్, అజ్జరవజ్జరా గ్రామాల నుండి తమ పత్తి పంటని ప్రయివేటు వాహనాలల్లో తీసుకొని వస్తున్నారన్నారు.గ్రామలల్లోని కౌలు రైతుల తీసుకొస్తున్నతమ పంటని ప్రయివేటు అమ్ముకునే దుస్థితి కలిగిందని ఆయన అన్నారు ఒక్కొక్క కౌలు రైతుల దగ్గర నుండి 6600 నుండి 6700 వరకు ప్రయివేటు వ్యాపారస్తులు కొనుగోలు చేసిన పత్తిని ఒక క్వింటాల్ వెనుకాల 400 రూపాయల వరకు నష్టపోతున్నారన్నారు. ఈ పంటని సీసీఐ కి అమ్ముకుంటున్నారని,సూచించారు.పత్తికి మద్దతు ధర దక్కాక పోవడంతో రైతులు తీసుకోచ్చిన అప్పులకే సరిపోవడం లేదని రైతులు కన్నీటి వేదనతో బాధపడుతున్న దృశ్యం కనిపిస్తుందన్నారు. మరొక పక్క ఒక గతేడాది ఎకరాకు 8 లేదా 9 క్వింటల్లాపంట దిగుబడి వచ్చేది కానీ ఈ ఏడాది ప్రకృతి సహకరించక ఒక ఎకరాకి అంతంతా మాత్రమే పంట దిగుబడీ వచ్చింది. దీని పై రాష్ట్ర ప్రభుత్వం ఒకసారి ఆలోచించి ఒక క్వింటాల్ కి బోనస్ రూపేణా రెండు వేల రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.లేకపోతె ఒక క్వింటాల్ కి గిట్టుబాటు రేటు పదివేలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఆయన వెంట సుధాకర్ యాదవ్,రాజేశ్వర్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన తోటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక భరోసా

**శ్రీరాంపూర్, జనవరి 03, సూర్య మేజర్ న్యూస్:**

రోడ్డు ప్రమాదంలో గత నెల 20వ తేదీన మరణించినటువంటి డబ్బు సమ్మయ్య అలియాస్ శ్రీరాముల సమ్మయ్య మరణించిన విషయం తెలుసుకున్న సిసిసి సింగరేణి పాఠశాల 1998-99 చిన్ననాటి మిత్రులు కుటుంబానికి ఆర్థిక భరోసా ఇవ్వాలని నిర్ణయించుకొని వారందరూ కలిసి 75 వేల రూపాయలు జమచేసి వారి కుటుంబానికి చెక్కు రూపంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి చిన్ననాటి మిత్రులు సిహెచ్. శంకర్, గోశిక మనోజ్ కుమార్, బి .గంగయ్య, పాదం. రవి, పి.అశోక్, ఐ.మధుకర్ ఈ. విజయ్, గుండ.అశోక్, మంగ, మంజుల, శారద,మరియు చిన్ననాటి బాల్య మిత్రులు పాల్గొనడం జరిగింది.



# ప్రతి ఒక్కరు సావిత్రిబాయి పూలే అడుగు జడాలో నడవాలి
## భీం ఆర్మీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జి పరత్వాగ్ సందీప్

**ఇంద్రవెల్లి,జనవరి03,సూర్య మేజర్ న్యూస్**



బడుగు బలహీన వర్గాల ప్రజల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహానీయురాలు సావిత్రిబాయి పూలే అని భీం ఆర్మీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జి పరత్వాగ్ సందీప్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో సావిత్రిబాయి పూలే 193 వ జయంతి వేడుకలను భీం ఆర్మీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా భీం ఆర్మీ ఖానాపూర్ నియోజవర్గ ఇంచార్జి పరత్వాగ్ సందీప్ మాట్లాడుతూ. స్త్రీ హక్కుల కోసం వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన మహానీయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. తాడిత, పీడత ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసిన గొప్ప యోధురాలు అని కొనియాడారు.నేటి మహిళలు, యువతులు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని అన్ని రంగాల్లో రాణించాలన్నారు.ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు కాంబ్లే అతీష్ కుమార్,భీం ఆర్మీ ఖానాపూర్ నియోజకవర్గ నాయకుడు సోన్ కాంబ్లే జితేందర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముఖాడే ఉత్తం,డివిజన్ ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ కమిటి సభ్యులు సోన్ కాంబ్లె సూరజ్,నాయకులు జోందలే విజయ్,కాల్బాండే గజానంద్,జోందలే సంజీవ్, వాగ్మారే ప్రశాంత్,సోన్ కాంబ్లె నవీన్ కుమార్, భాలేరావ్ భాస్కర్,దిలీప్ గాయక్వాడ్,కాంబ్లె ధమ్మనంద్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను బడికి పంపే బాధ్యత తల్లిదండ్రులదే

**భైంసా,జనవరి 03,సూర్య మేజర్ న్యూస్**

బైంసా మండలం దేగాం గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు



విశ్వనాథ్ వాలేగాం గ్రామంలో పాఠశాలకు రాని పిల్లల ఇళ్లను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులకు పిల్లలను బడికి పంపే విధంగా,పిల్లలందరూ బడిలో ఉండే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాములు,బాజరెడ్డి పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే, స్ఫూర్తిని కొనసాగించాలి

**ఇచ్చోడ జనవరి 03 సూర్య మేజర్ న్యూస్**

సావిత్రిబాయి పూలే, స్ఫూర్తిని కొనసాగించాలని కేజీబీవీ ఎస్ఓ మల్లిక,అన్నారు బుధవారం భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే జయంతిని పురస్కరించుకుని, టీఎస్ యుటిఎఫ్ ఇచ్చోడ మండల శాఖ ఆధ్వర్యంలో కేజీబీవీ ఇచ్చోడ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను, ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యుటిఎఫ్ ఒక సామాజిక స్పృహ గల సంఘంగా మహిళా సాధికారకతకు ఎంతగానో కృషిచేసిన సావిత్రిబాయి పూలే ఆశయాలను స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఆర్టిలు మాయ, ఇచ్చోడ మండల సీనియర్ మహిళా ఉపాధ్యాయ కార్యకర్త వాణి, సిరికొండ మండల సీనియర్ ఉపాధ్యాయులు గంగామణి,మండల అధ్యక్షులు ఈ భూమన్న, ప్రధాన కార్యదర్శి ఎం శ్యాంసుందర్, కోశాధికారి సిహెచ్ విట్టల్,మండల కార్యదర్శి జ్ఞానోబా బాపూరావు,మండల కన్వీనర్ లక్ష్మణ్, కేజీబీవీ సిఆర్టిలు పాల్గొన్నారు.



# విస్తృతంగా షీ టీం కార్యక్రమాలు నిర్వహించాలి

## జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి

- పాఠశాలలు, కళాశాలలు, పార్కులు, జాతరల నందు షి టీం ప్రత్యేక నిఘా ఏర్పాటు
మత్తు పదార్థాల నివారణ, సైబర్ క్రైమ్, సామాజిక మాధ్యమాల దుర్వినియోగంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు
- గత సంవత్సరం జిల్లా వ్యాప్తంగా 102 కేసుల నమోదు



**ఆదిలాబాద్ జనవరి 03 సూర్య మేజర్ న్యూస్**

సమర్థవంతంగా, ఎటువంటి భయాందోళనలు లేకుండా నిర్భయంగా షీ టీం బృందాలు విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి, షీ టీం బృందం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ, మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో రెండు షీ టీం బృందాలు విధులు నిర్వర్తిస్తున్నాయన్నారు. గత సంవత్సరం విధులలో భాగంగా 438 అవగాహన కార్యక్రమాల ద్వారా 55920 విద్యార్థినీ విద్యార్థులకు ప్రజలకు చైతన్యాన్ని కలిగించినట్లు తెలిపారు. అదేవిధంగా 97 కౌన్సిలింగ్‌ల ద్వారా, 16 ఎఫ్ఐఆర్ కేసులు, 86 పిటి కేసులను నమోదు చేసి జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలతో కొనసాగుతుందన్నారు. ఈ సంవత్సరం ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలు, పార్కులు, జాతరల నందు విద్యార్థినీ, విద్యార్థులకు ప్రజలకు మత్తు పదార్థాల నివారణ, సైబర్ క్రైమ్ నేరస్తులు వినియోగిస్తున్న నవీన పద్ధతులపై, సామాజిక మాధ్యమాల ద్వారా చిన్న పిల్లలు యువతులు మోసపోతున్న తీరును ప్రజలకు తెలియజేసి చైతన్య పరచాలని సూచించారు. అత్యవసర సమయాలలో అదనంగా పోలీసులను కేటాయించి ఆకతాయిలను అరికట్టాలని తెలిపారు. బస్టాండ్, రైల్వే స్టేషన్ ప్రజలు గుమిగుడే మార్కెట్ల నందు నిరంతరం సంచరిస్తూ మహిళలకు రక్షణగా షీ టీం ఎల్లవేళలా మొదటి ప్రాధాన్యతను కల్పించి సహాయం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి సిహెచ్ శ్రీనివాస్ జి, సీఐ రవీందర్, సీసీ దుర్గం శ్రీనివాస్, షీ టీం సిబ్బంది వినోద్,ఉమెన్ హెడ్ కానిస్టేబుల్లు వాణిశ్రీ,సుశీల సత్యమోహన్ హెడ్ కానిస్టేబుల్, భాగ్య హొమ్ గార్డ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలకు పయనమైన శ్రీరాంపూర్ అయ్యప్ప భక్తుల శోభాయాత్ర



**శ్రీరాంపూర్, జనవరి 03, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ కాలనీ అయ్యప్ప స్వాములు బుధవారం శబరిమలకు బయలుదేరి వెళ్లారు. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ శ్రీరాంపూర్ కాలనీ అధ్యక్షుడు బొడ్డు లక్ష్మణ్ ఉపాధ్యక్షుడు వంగ శివకుమార్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ కాలనీ ఆంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సంఘనభట్ల నరహరి శర్మచే అయ్యప్ప స్వాములు ఇరుముడి దాల్చారు. ఆలయం నుంచి శ్రీరాంపూర్ కాలనీ బస్టాండ్ వరకు అయ్యప్ప స్వాములు ఇరుముడి దాల్చి మంగళ వాద్యాలతో శోభాయాత్రతో శబరిమలకు పయనమయ్యారు. 41 రోజులు కఠిన నియమాలతో స్వామియే శరణమయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి దర్శనం కోసం పత్తినం తిట్ట జిల్లా పంబా వెళుతున్నామని దీక్షాపరులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బి ఏ పి ఉపాధ్యక్షుడు మెడవేణు చందర్, కార్యదర్శి ముల్కల రవికృష్ణ, రంజిత్, సాధుల సురేందర్, ఐలయ్య హరీష్,శ్రవణ్,బన్నీ, సిహెచ్ లోహిత్, ప్రసాద్, బొద్దున రమేష్, చారి రామలింగం, వంగ శ్రీనివాస్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టె మెట్రిక్ ఉపకార వేతనాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి..జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్రెడ్డి

**మంచిర్యాల,జనవరి 03,సూర్య మేజర్ న్యూస్ :**

2023-24 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న షెడ్యూల్డ్ కులములకు చెందిన విద్యార్థులకు పోస్ట్మెట్రిక్ ఉపకార వేతనాల కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 31వ తేదీ వరకు గడువు పొడిగించడం జరిగిందని, నూతన, రెన్యువల్ ఉపకార వేతనాల కొరకు విద్యార్థులు కులం, ఆదాయంతో పాటు తగిన ధృవపత్రాలతో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పెండింగ్లో ఉన్న నూతన, రెన్యువల్ ఉపకార వేతనాల దరఖాస్తుల హార్డ్ కాపీలను కళాశాలల యాజమాన్యాలు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయంలో అందించాలని, విద్యార్థులు ఉపకార వేతనాల కొరకు ఆన్లైన్లో http://telanganaepass.cgg.gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# కుంటాల ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**కుంటాల,జనవరి 03,సూర్య మేజర్ న్యూస్**

కుంటాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో సావిత్రిబాయి పూలే 193 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రతన్ కుమార్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కొరకు మహిళా పాఠశాలలను స్థాపించిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంగాధర్,ధర్మాజీ చందనే, భోజన్న,శ్రీనివాస్,సాహెబ్ రావు,మారుతీ,నర్సయ్య,తదితర ఉపాధ్యాయులు,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కామోల్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి

**భైంసా,జనవరి 03,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలంలోని కామోల్ గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంజన,కవిత,జయ దుర్గ,వానల్ పాడ్,మాటేగాం గ్రామాల పంచాయతీ కార్యదర్శులు చాట్ల గాయత్రి,సరస్వతి,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## జై జవాన్ జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



**జన్నారం,డిసెంబర్ 3: సూర్య మేజర్ న్యూస్**

జై జవాన్ జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జన్నారం మండలంలోని వృదులకు నిరాశ్రయులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జై జవాన్ జై కిసాన్ ఫౌండేషన్ జన్నారం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మంద రాజేష్ మాట్లాడుతు జై జవాన్ జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాల నుండి అనేకమైన సేవా కార్యక్రమాలు జన్నారం లో చేస్తున్నామన్నారు. దానిలో భాగంగా మా ఫౌండేషన్ వ్యవస్థాపకులు బత్తుల ఉదయ్ కుమార్ (ఆర్మీ) గారు మరియు ఫౌండేషన్ సభ్యుల సహకారంతో చలి తీవ్రత ఎక్కువ ఉన్నందున వృదులకు ,నిరాశ్రయులకు ఈ రోజు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది, రానున్న రోజుల్లో జన్నారంలో మరిన్ని సహాయ కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఇంక ఎవరైనా దాతలు నాయకులు మా ఫౌండేషన్ కి సహకరించి సేవా కార్యక్రమాల్లో బాగాసౌమ్యం కావాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు జంగం సంతోష్, జంగం రవి, మల్కా సాయికృష్ణ,రాహుల్,జీవన్,స్వామి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**జన్నారం,డిసెంబర్ 3: సూర్య మేజర్ న్యూస్**

కామనపల్లి గ్రామానికి చెందిన కామెర రాజన్న అనే గ్రామస్తుడు అనారోగ్యంతో బాధపడుతూ మరణించాడు, వారిది చాలా నిరుపేద కుటుంబం,విషయం తెలుసుకున్న కామనపల్లి గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ప్రధాన కార్యదర్శి జాడి కిరణ్ ,అధ్యక్షుడు కొడిజుట్టు నరేష్ లు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయాలి అని గల్ఫ్ కార్మికులకు కోరగా సేవ భావం కలిగిన గల్ఫ్ కార్మికులు తమవంతు సహాయం గా 16,500 రూపాయలు బుధవారం రోజున ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేశారు..,ఈ కార్యక్రమం లో గల్ఫ్ కార్మిక సభ్యులు. జూనుగురు రామన్న, వంగల శేకర్ ,,జాడి దుర్గయ్య, సాయి కుమార్, లక్ష్మీపతి సతన్న చిన్నన్న సుధాకర్ గ్రామ పెద్దలు పాల్గొని కామన్ పల్లి గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి చేసిన సేవలు గురించి తెలిపారు.

# పంటల దిగుబడి ఆధారంగా రైతులకు ఋణాలు మంజూరు.కలెక్టర్ రాహుల్ రాజ్

**అదిలాబాద్ జనవరి 03 సూర్య మేజర్ న్యూస్**



పంటల దిగుబడి ఆధారంగా రైతులకు అందించే ఋణలపై చర్చించి రాష్ట్రస్థాయి కమిటీకి సిఫార్సు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో వచ్చే ఆర్థిక సంవత్సరం స్కెల్ ఆఫ్ ఫైనాన్స్ పై అనుసరించాల్సిన అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పత్తి, సోయాబీన్, వరి, జొన్న వంటి వివిధ పంటల సాగుకు అయ్యే వ్యయల దిగుబడి ఆధారంగా



వచ్చే ఆర్థిక సంవత్సరంలో రైతులకు పంట ఋణములను మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. బ్యాంకుల నుండి పంట రుణాల మంజూరుకై ఆయా పంటల పరిమాణంపై చర్చించి రాష్ట్రస్థాయి కమిటీకి సిఫార్సు చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో సహకార బ్యాంకు సీఈఓ శ్రీధర్ రెడ్డి, జిల్లాల సహకార శాఖ అధికారులు మోహన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు పుల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్లు, నాబార్డ్ డీడీఎంలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ప్రజాపాలన దరఖాస్తులు



**ముధోల్, జనవరి03,సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రమైన ముధోల్ తో పాటు చింతకుంట గ్రామంలో ప్రజాపాలన దరఖాస్తులు కొనసాగుతున్నాయని ప్రత్యేక అధికారి సుదర్శన్ రాథోడ్, ఎంపీడీవో సురేష్ బాబు అన్నారు. అర్హులైన వారి నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6గ్యారంటీలో దరఖాస్తులను లబ్ధిదారులు చేసుకోవాలన్నారు. ప్రతి లబ్ధిదారుడు అర్హులైన పథకాల పైన దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా జనవరి 06 తేదీ వరకు ప్రత్యేక కౌంటర్లలో ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చింతకుంట,వడ్తల సర్పంచ్‌లు రాజేందర్,విట్టల్, పంచాయతీ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్ లో ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి

**ముధోల్, జనవరి 03 ,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండల కేంద్రంలోని బుద్ధవిహార్ లో నాగార్జున నగర్ యూత్ ఆధ్వర్యంలో దేశ తొలి ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాహుల్ శృంగారే, గౌతమ్, సునీల్, కిరణ్, సచిన్, కుమార్, బింబి సార్, మహేష్, శాంత బాయి, యమునా, కల్యా బాయి తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాలలో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు



**ఆసిఫాబాద్ ప్రతినిధి 3 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్**

బడుగు బలహీనవర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారిలో దాగివున్న ఇప్పుడు వెలికి తీసేందుకు నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలలో 5వ తరగతిలో ప్రవేశం కొరకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భావన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో సాంఘిక సంక్షేమ గురుకులాల అధికారులతో ప్రవేశ పరీక్ష సంబంధిత గూడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంగ్లీష్ మీడియంలో విజయవంతంగా నడుస్తున్న గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశం కొరకు ఫిబ్రవరి 11వ తేదీన ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఎంపిక చేయబడిన పరీక్ష కేంద్రాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా ఈ నెల 6వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థుల ఎంపికకు పాత జిల్లా ఒక యూనిట్‌గా పరిగణించడం జరుగుతుందని, 2023-24 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు మాత్రమే అర్హులని, చదువుతున్నట్లుగా సంబంధిత ధ్రువపత్రాన్ని జత పరచవలసి ఉంటుందని తెలిపారు. వివరాలకు హెల్ప్ లైన్ నెంబర్ 1800 425 45678 లో పనివేళలలో, ఆన్ లైన్‌లో సంప్రదించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకులాల ఆర్ సి ఓ స్వరూప రాణి, డి సి ఓ బాలరాజు, ప్రిన్సిపాళ్ళు సంధ్యారాణి, జ్యోతి, శ్రీనాథ్, సంగీత తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మైనింగ్ తక్షణమే ఆపాలి..హెచ్చరించిన ముధోల్ బిజెపి నాయకులు



**ముధోల్, జనవరి3 (సూర్య మేజర్ న్యూస్)**

ముధోల్ గ్రామంలో అక్రమ మైనింగ్ ను తక్షణమే ఆపాలని ముధోల్ బిజెపి నాయకులు హెచ్చరించారు. ముధోల్ మండల కేంద్రంలో విట్టోలి గ్రామానికి వెళ్లే దారిలో గల పాచవ్వ గుట్టను కొన్ని సంవత్సరాల కిందట మైనింగ్ పర్మిషన్ ద్వారా తెల్ల బండను రవాణా నిమిత్తము టెండరు దక్కించుకున్నారు. టెండర్ కాలము గడిచిన తర్వాత కూడా కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ముధోల్ గ్రామస్తులు బిజెపి శాఖ నాయకులను ఆశ్రయించడంతో పరిశీలించిన బిజెపి నాయకులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ సందర్భంగా ముధోల్ మండల బిజెపి నాయకులు మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాల కిందట టెండర్ దక్కించుకున్న నిర్వాహకులు టెండర్ కాలం చెల్లిన తర్వాత కూడా ఇష్టారితిన మైనింగ్ చేయడంతో చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ భూములలో పంట నష్టముతో పాటు బోరు బావులకు నష్టం వాటిల్లిందని తెలిపారు. పాచవ్వ గుట్ట పైగల దేవాలయంలో కూడా నష్టము కలిగించారని పేర్కొన్నారు. తక్షణమే మైనింగ్ ను ఆపాలని హెచ్చరించారు. దీనిపై ఉన్నత స్థాయి



అధికారులకు తెలియజేస్తామని బిజెపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముధోల్ మండల బిజెపి అధ్యక్షుడు కోరి పోతన్న, ముధోల్ ఇన్చార్జ్ తాటివార్ రమేష్, విడీసీ అధ్యక్షుడు నారాయణ, ధర్మపురి శ్రీనివాస్, సప్పటోల్ల పోతన్న, జీవన్, దశరథ్, పిరాజి, ముధోల్ గ్రామస్తులు, బిజెపి మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప సంఘసంస్కర్త మహాత్మా బసవేశ్వరుడు..ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

- విట్టోలి లో విగ్రహావిష్కరణ



**ముధోల్, జనవరి 03,సూర్య మేజర్ న్యూస్**

కులమత బేధాలు లేని సమాజ స్థాపనకు కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త విశ్వ గురువు మహాత్మ బసవేశ్వరుడని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. బుధవారం మండలంలోని విట్టోలి గ్రామంలో మహాత్మ బసవేశ్వర విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ శివలింగ్ శివచార్య మహారాజ్ అహ్మద్ పూర్, గురువర్య ఆచార్య గురు రాజ్ మహారాజ్ అహ్మద్ పూర్ కర కములముల చేత విగ్రహావిష్కరణ చేసి ప్రవచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 12వ శతాబ్దంలోనే బసవేశ్వరుడు అభినవ మండపం ఏర్పాటు చేసి స్త్రీలు, పురుషులకు సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేశారన్నారు. ఆనాడే హరిజనులకు ఆలయ ప్రవేశం, సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారన్నారు. అలాంటి మహానీయుడు సూచించిన మార్గంలోనే అందరూ నడుచు కోవాలని సూచించారు. సమ సమాజ స్థాపనకు ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు. అప్పట్లో నెలకొన్న మత విలువలను సంస్కరించడమే కాకుండా సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన బసవే శ్వరుడు సామాజిక దార్శనికుడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కోరి పోతన్న,మం డల ఇన్చార్జి తాటివార్ రమే ష్, ఎంపీటీసీ దేవొజి భూమేష్, స్థానిక సర్పంచ్ సత్య గౌడ్, నాయకులు ధర్మపురి శ్రీనివాస్, సప్పటోళ్ల పోతన్న, జీవన్, వీర శైవ లింగాయత్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళాభ్యున్నతికి సావిత్రి బాయిపూలే కృషి మరువలేనిది



**ముధోల్ ,03జనవరి,సూర్య మేజర్ న్యూస్ :**

మహిళాభ్యున్నతికి సావిత్రిబాయి పూలే చేసిన కృషి మరువ లేనిదని ముధోల్ సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ముధోల్ లో ని పంచాయతీ కార్యాలయంలో పాటు నాగార్జున నగర్, యశ్వంత్ నగర్, సావిత్రిబాయిపూలే 193జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉ పాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని, కుల వివక్షత కు, బాల్యవివాహాలకు, సతీ సహగమనం, మను సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పోరాడిన ధీర మహిళ అన్నారు. ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో పోతన్న యాదవ్, జూనియర్ అసిస్టెంట్ అనూష, ఉప సర్పంచ్ సంజు, దళిత సంఘాల సభ్యులు, గ్రామస్తులు తదితరులున్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బీపీ,చక్కర వ్యాధి నిర్ధారణ పరీక్షలు

**జన్నారం,03జనవరి,సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం చింతలపల్లి గ్రామంలో బీపీ మరియు చక్కర వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం సందర్భంగా గ్రామంలోని



సుమారుగా 160 మందికి బీపీ మరియు చక్కెర వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, బీపీ షుగర్ ను ఎలా నియంత్రించుకోవాలో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శెట్టి రాజశేఖర్, కార్యదర్శి వావిలాల రాజేందర్, కోశాధికారి వెలగందుల సురేష్, లయన్ సభ్యులు అనుముల రాజన్న, సైన్ల మల్లేష్, నెమరుగముల అంజితరావు, చింతలపల్లి గ్రామ సర్పంచ్ వొజ్జల బుచ్చవ్వ లచ్చన్న, ఉప సర్పంచ్ ఇప్ప రాకేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గిరిజనులు, పీఎం జన్ మన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి.కలెక్టర్ రాహుల్ రాజ్





**ఆదిలాబాద్ జనవరి 03 సూర్య మేజర్ న్యూస్**

మారుమూల ప్రాంతాల్లోని గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జన జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం జన్ మన్ యోజన) పథకం ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పీఎం జన్ మన్ యోజన పథకం అమలుపై గిరిజన సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ బి. శివనంద్, ఐటీడీఏ పిఓ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజన తెగల్లో అత్యంత వెనుకబడిన తెగలున్నాయని, వారందరి అభివృద్ధి కోసమే కేంద్ర ప్రభుత్వం పీఎం జన్ మన్ యోజన పథకాన్ని ప్రారంభించారని అన్నారు. జిల్లాలోని పీవీటీజీ ఆవాసాల్లో వివిధ పథకాలను మిషన్ మోడ్లో పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. 2023- 24 నుంచి 2025-26 వరకు ఈ కార్యక్రమాన్ని అమలు చేసేందుకు కేంద్రం నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర పథకాల ద్వారా పక్కా ఇళ్ల నిర్మాణం, రహదారుల అభివృద్ధి, మొబైల్ మెడికల్ యూనిట్ల ద్వారా ఆరోగ్య పరిరక్షణ, నిరంతర నీటి సౌకర్యం, ప్రతి ఇంటికీ విద్యుత్, అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటు, మలీటెపర్పస్ కేంద్రాలు, సోలార్ వీధి దీపాలు, మొబైల్ టవర్లు, ఒకేషనల్ విద్యా కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందించి అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఆధార్, ఓటర్ నమోదుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ నెల 15 న ఉట్నూర్ ఐటిడిఎ లో పిఎం- జన్ మన్ యెజనా పథకం ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయనున్నామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఖుష్బు గుప్త, శ్యామలాదేవి, జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్, విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్ కుమార్, జిల్లా పంచాయితీ అధికారి శ్రీనివాస్, జిల్లా వైద్యారోగ్య అధికారి నరేందర్ రాథోడ్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, జిల్లా పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ బదిలీ జిల్లా ఎస్పీగా గౌస్ ఆలం..

**ఆదిలాబాద్ జనవరి 03 సూర్య మేజర్ న్యూస్,**

అదిలాబాద్ ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి ట్రాన్స్కో ఎస్పీగా బదిలీ అయ్యారు. బుధవారం సాయంత్రం 23 మంది ఐపీఎస్ అధికారుల బదిలీ ఉత్తర్వులను ప్రభుత్వం విడుదల చేయగా అదిలాబాద్, నిర్మల్ ఎస్పీలు బదిలీ జాబితాలో ఉండడం గమనార్హం. ఆదిలాబాద్ కు కొత్త ఎస్పీగా 2017 బ్యాచ్ కు చెందిన ములుగు ఎస్పీ గౌస్ ఆలం బా ద ్య త ల ు స్వీకరించనున్నారు. నిర్మల్ ఎస్పీగా పనిచేస్తున్న సిహెచ్ ప్రవీణ్ ఎల్బీనగర్ డిప్యూటీ పోలీస్ కమిషనర్గా బదిలీ కాగా ఆయన స్థానంలో నిర్మల్ జిల్లాకు ఎస్పీగా జి జానకి శర్మ బదిలీ పోస్టింగ్ పై బాధ్యతలు స్వీకరించనున్నారు.



డి ఉదయ్ కుమార్ రెడ్డి



గౌస్ ఆలం

## వార్షిక పరీక్షలలో అత్యున్నత మార్కులు సాధించాలి
## జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 3 జనవరి సూర్య మేజర్ న్యూస్**

10వ తరగతి వార్షిక పరీక్షలలో అత్యున్నత మార్కులు సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లాలోని జైనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ చేసి పదవ తరగతి విద్యార్థులకు సంబంధించిన సమ్మేటివ్ అసెస్మెంట్ జవాబు పత్రాలు, వారికి వచ్చిన మార్కులు, సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయులు అనుసరిస్తున్న స్ట్రాటజీస్ ను పరిశీలించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించి గణిత మౌలిక అంశాల పైన విద్యా బోధన చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకోవడానికి కార్యచరణ రూపొందించుకొని ఆ ప్రకారంగా చదువుకోవాలని తెలిపారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించేందుకు స్లిప్ టెస్టులు నిర్వహించాలని, ప్రతి విద్యార్థి హాజరయ్యేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి విద్యార్థి ప్రగతిపై ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, వారి సామర్థ్యాలు పెంపొందించేందుకు రాష్ట్ర విద్యా శాఖ అందించిన అభ్యాస దీపికలు, ఉపాధ్యాయుల కరదీపికలను సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థులకు వార్షిక పరీక్షల దృష్ట్యా అవసరమైన అంశాలలో ప్రత్యేక తర్ఫీదు ఇవ్వాలని, సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలలో అనుతీర్ణులైన విద్యార్థులను, ప్రతిభ గల విద్యార్థులతో గ్రూపులుగా విభజించి జట్టు అభ్యసనం, ఉపాధ్యాయులు దత్తత తీసుకొని ప్రత్యేక చొరవ తీసుకొనడం ద్వారా ఆ విద్యార్థులందరూ ఉత్తీర్ణుల అయ్యేలా విద్యార్థి కేంద్రీకృత ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలుపరచాలని తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కో-ఆర్డినేటర్లు, మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చదువుల తల్లి సావిత్రి బాయి పూలే ఆశయాలను కొనసాగిద్దాం
## బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రూప్నర్ రమేష్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 3 జనవరి సూర్య మేజర్ న్యూస్**

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు తప్పకుండా కొనసాగించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ రూప్నర్ రమేష్ అన్నారుసావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయం నిర్వహించిన జయంతి కార్యక్రమనికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ భారత దేశ మొట్టమొదట మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి అనీ మహిళల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త అన్నారు మహనీయుల జీవితాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు కోట వెంకన్న, బీసీ సంక్షేమ సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల జక్కయ్య, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్, బీసీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వైరగడే మారుతీ పటేల్, బీసీ యువజన సంఘం ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షులు బొట్టుపల్లి ప్రశాంత్ బీసీ సంఘం నాయకులు కమలాకర్ ,మాలి సంఘం నాయకులు మోర్లే తిరుపతి, శ్యామ్ రావు, , మెంగ్రే మారుతీ,ఆడే సాగర్ నీకురే బిక్కజీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు

**మంచిర్యాల్ టౌన్, జనవరి 3, సూర్య మేజర్ న్యూస్.**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు ఎర్రవెల్లి రఘునాథ్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు,ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ సావిత్రికి బాల్యంలోనే జ్యోతిబాయ్ పూలతో వివాహం జరిగిందని సావిత్రి బాయికి చిన్ననాటి నుండి ఆడవారి సమస్యలపై పోరాడే గుణం ఉందని, అలాగే బాలికలు విద్యను అభ్యసించాలని తీవ్రంగా ఆకాంక్షించే వారని అందుకే వారు బాలికల కోసం మొట్టమొదటి పాఠశాల స్థాపించి దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా పేరుగాంచారని , నేటి బాలికలు కూడా సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకొని వారి యొక్క సమస్యలపై పోరాడాలని బిజెపి పిలుపునిస్తుందని వెల్లడించారు,ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రజనీష్ జైన్,తులా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి భాయి పూలే 193 వ జన్మదిన వేడుకలు

**రామకృష్ణాపూర్, జనవరి 03, సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణా పూర్‌లో గల ప్రాథమిక పాఠశాలలో సావిత్రిభాయి పూలే 193వ జయంతి ,వేడుకలను బుధవారం దళిత బహుజన ఐక్యవేదిక కన్వీనర్ పలిగిరి కనకరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జనవరి 3 న సావిత్రిబాయి పూలే జన్మదినన్ని మాతృమూర్తుల స్ఫూర్తి దినోత్సవంగా జరుపుకోవాలని అన్నారు.భారత దేశ మొదటి మహిళ, విద్యావేత్త,సావిత్రి భాయి పూలే వచ్చేవరకు సమాజంలో మహిళలకు చదువును నిషేధించి, కేవలం పిల్లలను కనే యంత్రాలుగా, వంటింట్లో బానిసలుగా, ఉన్న కాలంలో ధర్మం శాస్త్రాన్ని ధిక్కరించి మహిళలకు చదువు నేర్పి, హక్కు ల కోసం నిలబడే వీరవనితలను తీర్చిదిద్దిన ధీరవనిత సావిత్రిబాయి పూలే, అణగారిన వర్గాల పేదలకు పిల్లలు పుడితే లక్ష్యసాదనకు ఇబ్బందులు ఎదురవుతాయని పిల్లలు పుట్టకుండా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకొని కొట్లాది మంది భారతీయులే, తన కుటుంబ సభ్యులుగా భావించిన మాతృమూర్తి సావిత్రిబాయి పూలే, స్త్రీలకు విద్య హక్కు కోసం సతి సహగమనపు దుర్మార్గమైన చర్యలకు వ్యతిరేకంగా, ఉద్యమించిన ఉద్యమ సేనాని, స్త్రీలను సమీకరించి చదువు నేర్పి, స్త్రీ స్వయంగా ఆత్మగౌరవంతో నిలబడే జ్ఞానాన్ని అందించిన జ్ఞాన జ్యోతి, వీర వనిత సావిత్రిబాయి పూలే, అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు దళిత బహుజన నాయకులు, రాచర్ల సరేష్, మారపల్లి రాజయ్య , ఏల్లసాని అజయ్ , ఐలవేని సాగర్ , ఏల్లసాని , విజయ్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నోముల ఎల్లాగౌడ్ 4 వ వర్ధంతి వేడుకలు

**మందమర్రి టౌన్, 3 జనవరి, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణంలోనీ కాంగ్రెస్ శ్రేణులు, వివిధ సంఘాల నాయకుల నడుమ బుధవారం నోముల ఎల్లాగౌడు 4వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు హాజరై ఎల్లాగౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు మాట్లాడుతూ ఏల్లాగౌడ్ కు కులం మతం లేవని ప్రతి ఒక్కరితో ప్రేమగా ఉండే వ్యక్తి అని అంతటి గొప్ప వ్యక్తి మన మందమర్రిలో పుట్టడం అదృష్టంగా భావించాలని అన్నారు. అతనికి మిత్రులు తప్ప శత్రువులు లేరనీ, ఎవరికీ ఆపద వచ్చినా ముందుండే వ్యక్తి అని అందరి మనసులో స్థిర స్థాయిగా ఉండాలని, అలాంటి నోముల ఎల్లాగౌడ్ విగ్రహం మందమర్రి పట్టణంలో పెట్టడానికి నా వంతు సహాయం చేస్తానని, ప్రతి ఒక్కరూ రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా కృషి చేయాలని కోరారు. పీసీసీ మెంబర్ నూకల రమేష్ మాట్లాడుతూ నోముల ఎల్లాగౌడ్ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా చూసే వ్యక్తి అని మందమర్రిలో ఇప్పుడు ఉన్న లీడర్లను తయారుచేసిన ఘనత ఎల్లగౌడ్ కే దక్కుతుందని ప్రతి ఒక్కరూ వారి ఆశయాలను కొనసాగించాలని ఆన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ మాట్లాడుతూ ఎల్లాగౌడ్ ఆశీస్సులతో నాకు పదవులు రావడం జరిగిందని, కష్టపడే కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉండి వారిని ప్రోత్సహించే వారని పార్టీలకు అతీతంగా ఎవరికి కష్టం వచ్చినా పోలీస్ స్టేషన్లో ఆపద వచ్చిన ముందుండి వాళ్లకు న్యాయం చేసే గొప్ప నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, నెరువట్ల శ్రీనివాస్, గడ్డం రజిని, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మంద భాస్కర్, బత్తుల రమేష్, కాంపల్లి సమ్మయ్య, గోగుల రాజయ్య, రాచర్ల రవి, ఎండి జమీల్, దీకొండ శ్యామ్ గౌడ్, పైడిమల్ల నర్సింగ్, సుకూర్, వడ్డూరి సునీల్ కుమార్, బుర్ర ఆంజనేయులు, కనకం రాజు, పిండి ఐలయ్య, మాకు రమేష్, నరసింహ, సట్ల సంతోష్, ఆకారం రమేష్, రాజేందర్ గౌడ్, భాస్కర్ గౌడ్, దూలం కనకయ్య గౌడ్, మడిపల్లి వెంకటేష్ గౌడ్, మహిళా నాయకురాలు పోచంపల్లి లక్ష్మి, రాధా, స్వరూప, స్రవంతి, బూడిద శంకర్, రెడ్డిఐలయ్య, నోముల శ్రీనివాస్, గౌడ్ రమేష్ గౌడ్, జగదీష్, చోటే మియా, రావుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణాపూర్ పోలీస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన సదస్సు...సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి
## రామకృష్ణాపూర్ ఎస్సై జి.రాజశేఖర్

విద్యార్థులకు సైబర్ మోసాలపై చైతన్య పరిచేందుకు ఈ అవగాహనా కార్యక్రమం మంచి పరిణామమని రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ అన్నారు, రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఐపీఎస్, (డిఐజి) మంచిర్యాల డిసిపి సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఏసిపి సదయ్య పంతాటి ఆధ్వర్యంలో జాగృతి దివాస్ కార్యక్రమం మందమర్రి మండలం రామకృష్ణాపూర్ ఎస్ ఆర్ కె పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై, రామకృష్ణాపూర్ పోలీస్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజశేఖర్, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... విద్యార్థులపై జరుగుతున్న సైబర్ నేరాలు, సైబర్ క్రైమ్స్ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్స్, ఫెడెక్స్ కొరియర్ ఫ్రేడ్స్ లోన్ యాప్ ల, ఓటీపీ, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్ ల గురించి, www. cybercrime. gov.in, సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 ఇంపార్టెంట్స్ పై గురించి తెలిపారు. ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుటకు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడం తో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని, తమ ఇంటికి వెళ్ళాక తల్లిదండ్రులకు, బంధువులకు, చుట్టూ ప్రక్కల వారికి, మీ గ్రామంలలో కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలిపారు, ఈ అవగాహన కార్యక్రమంలో విద్యార్థుల, టీచర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాల నివారణ పై అవగాహన సదస్సు

నిర్మల్,జనవరి 3, 2024, సూర్య మేజర్ న్యూస్

నిర్మల్ పట్టణంలోని విన్నర్ స్కూల్లో బుధవారం ఎస్పీ ప్రవీన్ కుమార్ ఆదేశాల మేరకు సైబర్ క్రైం ఇన్చార్జ్ రవి కుమార్ 'సైబర్ జాగ్రుక్త దివస్ లో భాగంగా సైబర్ నేరాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇంటర్నెట్ వినియోగం పెరుగుతున్న కొద్ది సైబర్ నేరాలు పెరుగుతున్నాయన్నారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత విషయాలను పంచుకోవద్దన్నారు. అనవసర లింక్లపై క్లిక్ చేయవద్దని సూచించారు.

## నిర్మల్ జిల్లా ఎస్పీగా జానకి షర్మిల



**నిర్మల్ ,జనవరి 03, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఎస్పీగా జానకి షర్మిలను నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇంతకుముందు ఆమె తెలంగాణ పోలీస్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేశారు. ప్రస్తుతం నిర్మల్ ఎస్పీగా పనిచేస్తున్న ప్రవీణ్ కుమార్ ఎల్బీనగర్ డిసిపిగా బదిలీపై వెళ్లారు. నూతన ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ప్రభుత్వం పలువురు ఐపీఎస్‌ల బదిలీలు చేపడుతున్న విషయం తెలిసిందే.

## ఎమ్మెల్యే వివేక్ ని కలిసిన ఏరియా జీఎం మనోహర్

**మందమర్రి టౌన్, 3 జనవరి, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి సింగరేణి ఏరియాలోని బొగ్గు గనుల స్థితిగతులపై చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామితో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ మనోహర్ చర్చలు జరిపారు. బుధవారం మంచిర్యాలలోని ఎమ్మెల్యే వివేక్ నివాసంలో జీఎం మనోహర్ మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పూల మొక్కను అందించారు. అనంతరం సింగరేణిలో నెలకొన్న సమస్యలు, చేయవలసిన పనులు పై ఇద్దరు చర్చించుకున్నారు.

# మహిళా ఉపాధ్యాయురాల్లకు సత్కారం

**మంచిర్యాల టౌన్, జనవరి 3, సూర్యా మేజర్ న్యూస్ :** :మంచిర్యాల జిల్లా కేంద్రంలో స్థానిక చారువాక చారిటబుల్ ట్రస్ట్ హాల్ నందు సావిత్రి జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకల సందర్భంగా సుమారు 20 మంది ప్రభుత్వ మహిళ ఉపాధ్యాయురాళ్లకు మరియు 20 మంది ప్రైవేట్ ఉపాధ్యాయురాలకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సత్కరించారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రమోహన్ గౌడ్ మాట్లాడుతూ సావిత్రి జ్యోతిరావు పూలే కులమత బేధాల కతీతంగా సమాజాన్ని ప్రేమించిన వ్యక్తి అని ఆధునిక విద్యా ద్వారా స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించారు సావిత్రి గారు ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు కీర్తి పొందారని వెల్లడించారు ఈ



కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు రాపోలు విష్ణువర్ధన్ రావు మరియు నాయకులు గుణ, తిరుపతి, గాజుల ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు

**మంచిర్యాల టౌన్, జనవరి 3, సూర్యా మేజర్ న్యూస్ :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు ఎర్రవెల్లి రఘునాథ్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలేసి నివాళు లర్పించారు, ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ సావిత్రికి బాల్యంలోనే జ్యోతిబాయ్ పూలతో వివాహం జరిగిందని సావిత్రి గారికి చిన్ననాటి నుండి ఆడవారి సమస్యలపై పోరాడే గుణం ఉందని, అలాగే బాలికలు విద్యను అభ్యసించాలని తీవ్రంగా ఆకాంక్షించే వారని అందుకే వారు బాలికల కోసం మొట్టమొదటి పాఠశాల స్థాపించి దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు గా పేరుగాంచారని , నేటి బాలికలు కూడా సావిత్రిబాయి పూలే గారిని ఆదర్శంగా తీసుకొని వారి యొక్క





సమస్యలపై పోరాడాలని బిజెపి పిలుపునిస్తుందని వెల్లడించారు, ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రజనీష్ జైన్, తులా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సేవ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న అమ్మ ప్రథమ చికిత్స కేంద్రం





**లక్సెట్టిపేట, జనవరి 3, సూర్యా మేజర్ న్యూస్ :** నిరుపేదలకు సేవ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న అమ్మ ప్రథమ చికిత్స కేంద్రం నిర్వాహికుడు సంతపురి రాజు అనేక సేవ కార్యక్రమలు చేపడుతున్నారు.అందులో భాగంగానే లక్సెట్టిపేట మండలంలోని జెండా వెంకటపూర్ గ్రామంలో బుధవారం సుమారు వందమంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా లక్సెట్టిపేట సీఐ కృష్ణ,ఎస్సై లక్ష్మణ్ హాజరై దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలి తీవ్రత దృష్టిలో పెట్టుకుని ఇలాంటి సేవ కార్యక్రమాలు చేస్తున్న సంతపురి రాజు ని అభినందించారు. అనంతరం రాజు మాట్లాడుతూ సమాజంలో ఉన్న నిరుపేదలకు నా వంతు సాయం అందివాలని ఇలాంటి సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. సహాయం చేయాలనే తపనే నన్ను ముందుకు నడుపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మిత్రులు కూడేల్లి వరుణ్,పెట్టేం నరేష్,కోన మహేష్,షారున్,గ్రామస్థులు బద్దీ సుధాకర్,విజయ్,సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి బాయి ఆదర్శంగా తీసుకోవాలి

**వాంకిడి జనవరి 3, సూర్యా మేజర్ న్యూస్ :** మహిళా యువతులు జ్యోతి రావు పూలే సావిత్రిబాయి ఆదర్శంగా తీసుకోవాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంపత్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సావిత్రి బాబు 193వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సావిత్రి బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. విద్య కోసం ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ





కార్యక్రమంలో అధ్యాపకులు చంద్రయ్య .కిరణ్. తిరుపతి. సంతోష్ తదితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**సోన్, జనవరి 3, సూర్యా మేజర్ న్యూస్ :** మండలంలోని కుచన్ పల్లి గ్రామానికి చెందిన గైని చిన్న రాజన్న ,గంగవ్వ దంపతుల ప్రథమ కుమారుడు గైని రాజేశ్వర్ వయసు (29) ఇటీవల అనారోగ్య రీత్యా మృతి చెందడం జరిగింది. అంతకుముందు తృతీయ కుమారుడు గైని గణేష్ నాలుగు నెలల క్రితం షుగర్ వ్యాధితో ఆరోగ్యం క్షీణించడంతో మృతి చెందాడు.



ఒకే కుటుంబంలో ఇద్దరు ఒకరి తరువాత ఒకరు చనిపోవడంతో ఆ కుటుంబ సభ్యులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. కలత చెందిన తోటి విద్యార్థిని, విద్యార్థులు అతని కుటుంబానికి న్యూ వెల్మల్ - బొప్పారం పాఠశాల 2010 టెన్త్ బ్యాచ్ 21,200 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. తోటి విద్యార్థులు తమ స్నేహితునికి ఉదార స్వభావంతో మృతుని కుటుంబానికి సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రాము హరీష్ రాకేష్ సాగర్,నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన...

**కాగజ్ నగర్, జనవరి 3, సూర్యా మేజర్ న్యూస్ :** అభయ హస్తం 6 గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణలో భాగంగా నేడు కాగజ్ నగర్ పట్టణంలో పలు కేంద్రాలలో పర్యటిస్తూ నేటికీ





స్వీకరించిన దరఖాస్తులను పరిశీలిస్తూ దరఖాస్తులు స్వీకరించిన సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి రావి శ్రీనివాస్ గారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వార్ల తిరుపతి గారు మరియు పట్టణ యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వేతనాలు చెల్లించాలంటు మున్సిపల్ కార్మికుల ఆందోళన

**నిర్మల్, జనవరి 3, సూర్యా మేజర్ న్యూస్ :** తమ సమస్యలను పరిష్కరించాలంటూ మున్సిపాలిటీకార్మికులు బుధవారం ఆందోళన చేపట్టారు. వారు మాట్లాడుతూ గత మూడు నెలలుగా తమకువేతనాలు చెల్లించడం లేదంటూ ఆవేదన వ్యక్తం





చేశారు. ప్రభుత్వం పీఎఫ్ వంటి సదుపాయాలు కల్పిస్తామని చెప్పి ఇప్పటివరకు స్పందించలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ వేతనాలు విడుదల చేయాలని కోరారు.

# ప్రజా పాలన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు నాతరి స్వామి

**బెల్లంపల్లి జనవరి 3 సూర్య మేజర్ న్యూస్ :**
బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి నియోజకవర్గంలోని బెల్లంపల్లి మండలం భట్వాన్ పల్లి" గ్రామపంచాయతీలో ప్రజా పాలన గ్రామసభ, గ్రామ సర్పంచ్ నిర్మల హరికృష్ణ అధ్యక్షతనజరుగుతున్నటువంటి ఈ సభకి ముఖ్య అతిథులుగా హాజరైన, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ "కారుకూరి రామచందర్ టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి , మండల అధ్యక్షులు శ్రీనివాస్ , మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగతి సత్యనారాయణ , కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గం గోపాల్ ముత్య భూమయ్య బొలిశెట్టి సుధాకర్ గారు,ప్రభుత్వ అధికారులు ఎంపీడీవో మరియు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు హాజరై, ప్రభుత్వం ఏర్పడ్డాక మొట్టమొదటిసారిగా పెద్దలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెడుతున్న ఆరు గ్యారెంటీ ల కోసం గ్రామస్తులు అందరికీ వివరిస్తూ అర్హత కలిగిన గ్రామస్తులందరూ దరఖాస్తు చేసుకోవాలని, అందరు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని అందరిని కోరడం జరిగింది,




అదేవిధంగా ప్రజలందరికీ 6 గ్యారంటీల దరఖాస్తు ఫారాలను పంచాయతీ సెక్రెటరీ అందరికీ అందించాలని దరఖాస్తులు వ్రాయడానికి గ్రామంలో చదువుకున్న వారి సహాయం తీసుకొని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు,

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**కాగజ్ నగర్, జనవరి 3, సూర్యా మేజర్ న్యూస్ :**
సావిత్రిబాయి పూలే తొలిమహిళా ఉపాధ్యాయురాలు 193 వ జయంతి సందర్భంగా కోసినిలోని శ్రీమతి సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి కార్యక్రమం నిర్వహించిన తదుపరి విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో శ్రీమతి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి జయంతి జరపడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ శ్రీమతి సావిత్రిబాయి పూలే దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని అప్పటి కాలంలో ఒక మహిళ ఉపాధ్యాయురాలుగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని తన వృత్తికి న్యాయం చేయడం జరిగింది. అలాగే ఈ దేశ సమాజానికి ఒక కొత్త సందేశాన్ని ఇవ్వడం మరియు సమాజంలో స్త్రీ విద్యకున్న ప్రాధాన్యతతో ఒక విప్లవాత్మకమైన మార్పును ఈ సమాజానికి అందించడం జరిగిందని కొనియాడారు. దాని ఫలితమే ఇప్పటి మహిళా రిజర్వేషన్లకు మహిళల అభ్యున్నతికి మాట వేసినారని



తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు జయదేవ అబ్రహం కార్యదర్శి ఎం. శివప్రసాద్, వైఎస్ఆర్ మూర్తి, బావన్నపల్లి నర్సయ్య, ఎం సుభాష్, ఎండి తాజుద్దీన్, కే పురుషోత్తం, అనువరుద్దీన్, రామయ్య, పి సీతారాం మరియు వెంకట్ గారు హాజరు కావడం జరిగింది.

# ఏలేటి మహేశ్వర్ రెడ్డి ని అభినందించిన అల్ఫోర్స్ డాక్టర్ నరేందర్ రెడ్డి

**నిర్మల్ జనవరి 3, సూర్యా మేజర్ న్యూస్ :**
ప్రజాస్వామ్యంలో రాజకీయ నాయకులు ప్రజా సేవయే పరమావధిగా కొనసాగుతూ పలు సంక్షేమ కార్యక్రమాలను మరియు పథకాలను అమలుపరుస్తు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకోవాలని తద్వారా ప్రజల మన్ననలను పొందిన వారు అవుతారని ఏలేటి మహేశ్వర్ రెడ్డి, శాసనసభ్యులు, నిర్మల్ గారిని వారి స్వగృహంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా?వి. నరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాసనసభ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా అభినందనలు తెలుపుతూ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా స్వామ్య పద్ధతిలో ఎన్నికోబడిన ప్రతినిధులు ప్రాథమిక విధిగా అన్ని కార్యక్రమాలను చేపడుతూ ప్రజలకు అవసరమైన వసతులను కల్పించి వారిచే అభినందించుకోబడాలని చెప్పారు. ప్రజాసేవ చేయడం చాలా గొప్పనైన విషయమని మరియు ప్రజాసేవ ద్వారా కలిగే ఆనందం చాలా అమితమైనదని చెప్పారు. ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకొని వారు తెలుపబడిన పనులను చాలా చక్కగా ఎటువంటి ప్రలోబాలకు లొంగకుండా ఉండాలని చెప్పారు. డా?వి. నరేందర్ రెడ్డి గారి విద్యాసంస్థల్లో విద్యార్థులకు అత్యాధునిక పద్ధతులతో బోధనను అందిస్తు వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తున్నారని అభిప్రాయపడ్డారు. వారి విద్యాసంస్థల్లో చిన్నారులకు అనేక పద్ధతులతో భోదన సిబ్బంది భోదనను అందిస్తు ముందంజలో ఉన్నారని కొనియాడారు. విద్యాసంస్థల ప్రారంభం నాటి నుండి నిర్మల్ జిల్లాలోనే కాకుండా యావత్ తెలంగాణ రాష్ట్రంలో



ఉత్తమంగా కొనసాగుతుందని చెప్పారు. వారి విద్యసంస్థల ద్వారా నిర్మల్ జిల్లాలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వివిధ పోటీ పరీక్షల్లో ఘనవిజయాలను సాధిస్తున్నారని కొనియాడారు మరియు యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డా వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ మహేశ్వర్ రెడ్డి గారు ప్రజా సేవలో నిమగ్నమై ఓటర్లచే మన్నలను పొంది వినూత్న పద్ధతులతో ప్రచారం చేసి పైచేయి సాధించడమే కాకుండా అత్యధిక మెజారిటీతో శాసనసభ్యులుగా ఎన్నికవ్వడం చాలా గొప్ప విషయమని తెలిపారు. వారి విజయం ద్వారా నిర్మల్ మరింత అభివృద్ధి సాధించి ముందంజలో ఉండాలని కోరారు మరియు జిల్లా అభివృద్ధికై అల్ఫోర్స్ విద్యాసంస్థలు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## శిశు మందిర్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**బెల్లంపల్లి జనవరి 3 సూర్య మేజర్ న్యూస్ :**
బుధవారం స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల లో బెల్లంపల్లి పట్టణ పురగిరి క్షత్రియ పెరిక సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి పెరిక సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆకిరెడ్డి శంకర్ అధ్యక్షత



వహించినారు. ముఖ్య అతిథులుగా మంచిర్యాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ విచ్చేసినారు. కార్యక్రమం లో ముందుగా సావిత్రి బాయి పూలేకు నివాళులు అర్పించారు. అందరికీ ఆదర్శంగా పెరిక సంఘం ఉందని బహుజన సమాజానికి సావిత్రి బాయి పూలే చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో 11 మంది ఆదర్శ ఎస్సి, ఎస్టీ, బిసి మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెరిక నాయకులు తొంగల రాజేశం, తొంగల శ్రీనివాస్ , బగ్గని శేషు కుమార్, కందుల రాజన్న మరియు యువజన నాయకులు సాగర్ వర్మ, మీస రమేష్, అచ్చ శివ, బియ్యాల గణేష్, ముత్తె వెంకటేష్,భార్గవ్, సందెల మల్లేష్, చిరంజీవి,బెల్లంపల్లి నియోజక వర్గంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**మందమర్రి టౌన్, 3 జనవరి, సూర్య మేజర్ న్యూస్ :**
భారతీయ సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు, కుల మతాల అతీతంగా అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ప్రేమ స్వరూపిణి సావిత్రి బాయి పూలే 193 వ జయంతి వేడుకలను మందమర్రి పట్టణ బీసీ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. బుధవారం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు ఉదారి చంద్రమోహన్ గౌడ్



ఆధ్వర్యంలో మందమర్రి మనోవికాస్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే 193 వ జయంతి పురస్కరించుకొని మందమర్రిలోని మనోవికాస్ పాఠశాలలో కేక్ కట్ చేసి ప్రిన్సిపాల్ సురేఖ ను బీసీ సంక్షేమ సంఘం శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంవి గుణ, పట్టణ అధ్యక్షులు కొండిల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తడిగొప్పుల రవిరాజా, వర్కింగ్ ప్రెసిడెంట్ సకినాల శంకర్, ఉపాధ్యక్షులు క్రాంతి, యూత్ అధ్యక్షులు ముదారపు శేఖర్, కార్యదర్శులు దామరపల్లి ప్రభాకర్, కటుకొజ్వల వేణు, పోలు సంపత్, మహారాజు సంపత్, మీడియా ఇన్చార్జి మద్ది వేణుగోపాల్ గౌడ్, ఎండి హుస్సేన్, కమిటీ సభ్యులు యోగానంద రావు, సత్యనారాయణ, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు రాయబారం కిరణ్, నియోజకవర్గం యూత్ ఇంచార్జి బత్తుల సతీష్, మనోవికాస్ ఉపాధ్యాయులు జ్యోతి, సుంకరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఎండి బలరాం నాయక్ ను కలిసిన డాక్టర్ దాసరపు శ్రీనివాస్

**రామకృష్ణాపూర్, జనవరి 3, సూర్య మేజర్ న్యూస్ :**
సింగరేణి సంస్థ నూతన సీ %డ% ఎండీ గా భాధ్యతలు స్వీకరించిన బలరాం నాయక్ ని బుధవారం సింగరేణి భవన్ లోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియజేసిన సింగరేణి కోల్ బెల్ట్ డాక్టర్స్ ఫోరం కన్వీనర్ డాక్టర్ దాసరపు శ్రీనివాస్.